12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక : 2 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 7 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :2 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 7 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఓటర్లకు డబ్బు పంచకుండా నా సవాల్ స్వీకరిస్తావా?

## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాల్

- తాడిపత్రిలో మరోసారి వేడెక్కిన రాజకీయం
- వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పెద్దారెడ్డికి జేసీ సవాల్
- చెరో రూ. 10 కోట్లు తాడిపత్రి అభివృద్ధికి ఖర్చు చేద్దామని ప్రతిపాదన



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రి రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి లక్ష్యంగా టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేస్తూ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధం కావాలని హెచ్చరించిన ఆయన... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తాడిపత్రిలో మట్కా, బెట్టింగ్, గంజాయి దందాలు విచ్చలవిడిగా సాగాయని ఆరోపించారు. బీఎస్-3 వాహనాల కుంభకోణంతో పాటు అక్రమ సంపాదనకు అలవాటు పడి తాడిపత్రి ప్రాంత అభివృద్ధిని కేతిరెడ్డి పూర్తిగా నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఈ విమర్శలతో పాటు జేసీ ప్రభాకర్ రెడ్డి ఓ ఆసక్తికరమైన సవాల్‌ను కేతిరెడ్డి ముందుంచారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లకు పైసలు పంచే సంస్కృతికి స్వస్తి పలికి, ఇద్దరం చెరో రూ. 10 కోట్ల చొప్పున మొత్తం రూ. 20 కోట్లు తీసి తాడిపత్రి పట్టణాభివృద్ధికి ఖర్చు చేద్దామని ప్రతిపాదించారు. "నా సవాల్‌ను స్వీకరించే ధైర్యం, తాడిపత్రిపై నిజమైన ప్రేమ నీకు ఉందా పెద్దారెడ్డి?" అని సూటిగా ప్రశ్నించారు



## రాజమండ్రిలో కుండపోత.. రోడ్లన్నీ జలమయం

- రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం
- ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వాన
- లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయం
- డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలు లు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరంలోని ప్రధాన రహదారు లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆదివారం సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైనే భారీగా నిలిచిపోయింది. దీంతో రోడ్లు చెరువులను తలపించాయి. ఫలితంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్ సహా పలు ప్రధాన కూడళ్లలో

- మిగతా 2లో

## నేటి నుంచే నూతన పింఛన్ల దరఖాస్తులు



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సామాజిక భద్రత కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం మరొక కీలక ముందడుగు వేసింది. సంక్షేమ రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ 'ఎన్టీఆర్ భరోసా' పింఛను పథకం కింద నూతన దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది.

**రూ. 4,000 పింఛన్.. కొత్త అర్హులకు గొప్ప అవకాశం**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 62 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద పెంచిన పింఛన్లను

- మిగతా 2లో

## వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో యువకుల గల్లంతుపై మంత్రుల ఆరా



పెన్ పవర్ డెస్క్:మార్కాపురం జిల్లా వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌లో ఇద్దరు యువకుల గల్లంతుపై మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. కటకాని పల్లెకు చెందిన ఇద్దరు యువకులు గల్లంతుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు విస్తృతం చేయాలని ఆదేశించారు. ఫీడర్ కెనాల్‌లో నీరు వేగంగా వస్తుంది కాబట్టి, ఎవరూ కూడా నీళ్లలో దిగవద్దని తెలిపారు. నల్లమల సాగర్‌లో ఎగుడు దిగుడులు ఉండడంతో, ఎక్కడ ఎంత లోతు ఉంటుందో

- మిగతా 2లో



## ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలు..

### విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం

- జకార్తాను కమ్మేసిన బూడిద మేఘాలు
- 300కు పైగా విమాన సర్వీసులు రద్దు
- వేలాది అడుగుల ఎత్తుకు ఎగిసిపడుతున్న బూడిద, ధూళి
- సునామీ ప్రమాదం లేదని స్పష్టం చేసిన ఇండోనేషియా అధికారులు
- బూడిద కారణంగా పలుచోట్ల పాఠశాలలకు సెలవులు, జనజీవనంపై ప్రభావం

- మిగతా 2లో

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

- ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం
- గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి
- చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్
- ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస
- అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన

- మిగతా 2లో



## మధ్యప్రదేశ్‌లో కల్తీ మద్యం కల్లోలం.. 12 మంది మృతి

- మధ్యప్రదేశ్ సాగర్ జిల్లాలో కల్తీ మద్యం కలకలం
- విషపూరిత మద్యం తాగి 12 మంది మృతి.. 10 మందికి పైగా అస్వస్థత
- ఘటనపై సీఎం మోహన్ యాదవ్ సీరియస్.. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశం
- నకిలీ మద్యం అమ్మకాలపై ముందే ఫిర్యాదులున్నా పట్టించుకోలేదని ఆరోపణలు
- పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు, ఆరు మద్యం దుకాణాలకు సీల్

పెన్ పవర్ డెస్క్మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో కల్తీ మద్యం పెను విషాదాన్ని నింపింది. అనుమానాస్పద విషపూరిత మద్యం సేవించి 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 10 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా

- మిగతా 2లో



## కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే వదిలే ప్రసక్తే లేదు.. వడ్డీతో సహా చెల్లిస్తాం

### పోలీసులకు పువ్వాడ వార్నింగ్

- బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ
- కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి
- బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక



- మిగతా 2లో

## తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎన్నికల్లో 'మన ప్యానెల్' హవా.. అధ్యక్షుడిగా సి. కల్యాణ్



- ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎన్నికల్లో 'మన ప్యానెల్' విజయభేరి
- అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సి. కల్యాణ్
- కోశాధికారిగా చదలవాడ శ్రీనివాసరావు ఘన విజయం
- చిన్న నిర్మాతల సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న నూతన కార్యవర్గం
- కోర్టు కేసు కారణంగా నిలిచిపోయిన ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నిక

- మిగతా 2లో



## శాస్త్రవేత్తలను బీజేపీ రాజకీయ పావులుగా వాడుకుంటోంది

- శాస్త్రవేత్తలను బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రచారానికి వాడుకుంటోందన్న మాణికం టాగూర్
- విజయాలను ఘనంగా చెప్పుకుంటూ వారి కష్టాలను విస్మరిస్తోందని విమర్శలు
- జీతాలు, ఉద్యోగ భద్రతపై శాస్త్రవేత్తల ఆందోళనలు పట్టించుకోవడం లేదంటూ ఫైర్
- కాంగ్రెస్ నిర్మించిన ఇస్రోను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆరోపణ
- సైంటిస్టుల విజయాల్లో కనిపించే మోదీ.. సమస్యలపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీత

- మిగతా 2లో

## ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.. ఒకరి మృతి



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సౌత్ ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్ప కూలింది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా,

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# వరుస కట్టేసిన వారసులు.. బాబుకు తలనొప్పేనా?

వారసుల రంగ ప్రవేశం రాజకీయాల్లో కొత్తకాదు. అయితే.. ఎప్పుడూ.. ఇలాంటి సమస్య అసెంబ్లీ ఎన్నికల సమయం లోనే ఉంటుంది. తమ కుటుంబానికి చెందిన నాయకులను రంగంలోకి దింపేందుకునాయకులు సిద్ధంగా ఉంటా రు. అయితే.. ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోనూ వారసుల పరంపర పెరుగుతోంది. వచ్చే ఎన్నికలకంటే ముందుగానే తమ వారసులను లైన్‌లో పెట్టుకునేందుకు మెజారిటీ సీనియర్ నేతలు.. రెడీ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబరు నాటికి స్థానిక ఎన్నికలు జరగనున్నాయి.

ఈ నేపథ్యంలో తమ వారికి అవకాశం ఇవ్వాలంటూ..నాయకులు జాబితాలను, ప్రొఫైళ్లను పార్టీకి పంపిస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతోపాటు.. ప్రస్తుతం ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. 130 మంది వారసులు రంగంలో ఉన్నారని.. పార్టీకి సమాచారం చేరింది. వీరిలో మెజారిటీ నాయకులు కార్పొరేషన్ మేయర్లు, మునిసిపాలిటీ చైర్మన్ పోస్టులకు ఎక్కువగా పోటీలో ఉండడం గమనార్హం. వాస్తవానికి ఇలాంటి పోస్టులకు.. ఎప్పుడూ డిమాండ్ ఉంటోంది.అయితే.. ఆయా పదవులు దక్కించుకునేందుకు ఎన్నికలు ముగిసిన తర్వాత తెరమీదకు వచ్చేవారు. కానీ, ఈ దఫా మేయర్, మునిసిపల్ చైర్మన్ పోస్టులను కూడా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని చంద్రబాబు నిర్ణయించా రు. దీనికి సంబంధించిన జీవో కూడా ఇచ్చారు. అన్నీ రెడీ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆయా పోస్టులను దక్కించుకునేందుకు నాయకులు తమ వారసులను బరిలో నిలపాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యంగా కీలక నగరాలైన.. విజయవాడ, విశాఖ, కడప, కర్నూలు, నెల్లూరు, కృష్ణా, తిరుపతి వంటి ప్రాంతాల్లోపోటీ ఎక్కువగా ఉంది.ఒక పోస్టుకు ముగ్గురు నుంచి నలుగురు పోటీలో ఉండడం.. సిఫారసులు చేయించుకోవడంతోపాటు.. పార్టీపరంగా తాము ఏం చేస్తున్నామో కూడా వివరిస్తూ.. కొందరుఅధిష్టానాన్ని మెప్పించే పనిలో పడ్డారు. అయితే.. ఇక్కడ కీలక సమస్య తెరమీదికి వచ్చింది. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం కాకపోయిన.. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టించిన వారు.. వెనుక ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేనివారిని ప్రోత్సహించాలని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ, వారసత్వపు చిక్కులు ఆయనకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారంపై తేల్చాలని నిర్ణయించుకున్నారు. మరి ఏం చేస్తారన్నది చూడాలి.

# వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో యువకుల గల్లంతుపై మంత్రుల ఆరా

- మొదటి పేజి తరువాయి

అంచనా వేయడం కష్టం కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫీడర్ కెనాల్, నల్లమల సాగర్ దగ్గర పోలీస్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**మంత్రి గొట్టిపాటి ఆరా**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్‌లో యువకులు గల్లంతుపై మంత్రి గొట్టిపాటి రవి ఆరా తీశారు. ఎస్పీ, అధికారులతో మాట్లాడారు. యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గత రెండు రోజుల నుంచి డ్రోన్‌ల ద్వారా గాలింపు చర్యలు చేపట్టినట్లు మంత్రికి అధికారులు తెలిపారు. ఫీడర్ కెనాల్ వెంట పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీని మంత్రి కోరారు.

# శాస్త్రవేత్తలను బీజేపీ రాజకీయ పావులుగా వాడుకుంటోంది

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శాస్త్రవేత్తలను రాజకీయ పావులుగా వాడుకుంటోందని, వారి జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితుల వంటి కీలక సమస్యలను పూర్తిగా విస్మరిస్తోందని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ మాణికం ఠాగూర్ తీవ్రంగా విమర్శించారు. శాస్త్రవేత్తల శ్రమను గౌరవించకుండా, వారి విజయాలను తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందంటూ మండిపడ్డారు.ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా మాణికం ఠాగూర్ ఈ ఆరోపణలు చేశారు. "భారత్ ప్రయోగించే రాకెట్లు, చంద్రుడు, సూర్యుడిపైకి పంపే మిషన్ల గురించి దేశం గర్విస్తోంది. కానీ, ఆ విజయాల వెనుక రేయింబవళ్లు శ్రమించిన శాస్త్రవేత్తల త్యాగాలు, మానసిక ఒత్తిడి ఉన్నాయి. కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు చేసిన కృషిని ప్రభుత్వం గుర్తించడం లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ప్రతిష్ఠాత్మక ప్రయోగాల్లో భాగమైన శాస్త్రవేత్తలు, సిబ్బంది తమ ఉద్యోగ భద్రత, సరైన జీతాల కోసం అధికారులకు వినతిపత్రాలు సమర్పించాల్సిన దుస్థితి రావడం ఆందోళనకరమని ఠాగూర్ ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ విజయాలను ప్రభుత్వం ఓవైపు వేడుకగా జరుపుకుంటూ, మరోవైపు ఆ విజయాలకు కారణమైన వారిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు.కాంగ్రెస్ హయాంలో విక్రమ్ సారాభాయ్ వంటి దార్శనికుల కృషితో దేశ స్వావలంబన లక్ష్యంగా ఇస్రో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఏర్పడిందని మాణికం ఠాగూర్ గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దాదాపు ఆరు దశాబ్దాల శాస్త్రవేత్తల కృషిని బలహీనపరిచేలా కార్పొరేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందని, ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. "ప్రయోగాలు విజయవంతమైనప్పుడు శాస్త్రవేత్తల పక్కన నిలబడి కెమెరాలకు ఫోజులిచ్చే ప్రధాని, వారు తమ హక్కులు, ఉద్యోగాల గురించి మాట్లాడినప్పుడు మౌనంగా ఉంటున్నారు. విజయాల ఘనతను తీసుకునే ప్రభుత్వం, ఆ విజయాన్ని అందించిన వారి కష్టాలను కూడా గుర్తించాలి" అని హితవు పలికారు. ఇస్రో దేశ ప్రతిష్ఠకు, స్వావలంబనకు చిహ్నమని, దాని ప్రభుత్వ రంగ స్వరూపాన్ని, శాస్త్రీయ లక్ష్యాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ప్రయోజనాల కోసం ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను నిర్వీర్యం చేయడానికి అనుమతించకూడదని హెచ్చరించారు.

# నేటి నుంచే నూతన పింఛన్ల దరఖాస్తులు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం క్రమం తప్పకుండా అందిస్తోంది. అయితే, వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలకు, నూతనంగా అర్హత సాధించిన వారికి కూడా లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది.

**నూతన పింఛన్ల ప్రక్రియ – పూర్తి షెడ్యూల్**

సెప్టెంబర్ 7 – 16: నూతన పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ.

సెప్టెంబర్ 17 – 21: జనరల్ వెరిఫికేషన్ (సాధారణ పరిశీలన).

సెప్టెంబర్ 22 – 24: ఫిజికల్, శాఖాపరమైన ధ్రువీకరణ, అర్హతల నిర్ణయం.

సెప్టెంబర్ 25 – 26: 'సెర్ప్' (SERP) ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోద ప్రక్రియ.

దరఖాస్తు కేంద్రాలు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 'స్వర్ణ గ్రామం – స్వర్ణ వార్డు' (గ్రామ/వార్డు సచివాలయ) కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు.

**ప్రత్యేక ఏర్పాట్లు**

దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల వద్ద ముందస్తుగా ప్రత్యేక కౌంటర్లు,

సదుపాయాలు ఏర్పాటు చేశారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు అవసరమైన పత్రాలతో సమీప సచివాలయానికి వెళ్ళి తమ దరఖాస్తులను అందజేయాలని అధికారులు సూచించారు. అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరితగతిన నూతన పింఛన్లు మంజూరు చేయనున్నారు.

## తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎన్నికల్లో

# 'మన ప్యానెల్' హవా.. అధ్యక్షుడిగా సి. కల్యాణ్

తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ (2026–28) నూతన కార్యవర్గం కోసం జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో 'మన ప్యానెల్', 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' మధ్య ప్రధాన పోటీ జరగ్గా, 'మన ప్యానెల్' స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించి కీలక పదవులను కైవసం చేసుకుంది. అధ్యక్ష పదవికి సి. కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో మొత్తం 1,168 మంది సభ్యులకు గాను 643 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. అత్యంత కీలకమైన కోశాధికారి (ట్రెజరర్) పదవికి 'మన ప్యానెల్' నుంచి పోటీ చేసిన చదలవాడ శ్రీనివాసరావు విజయం సాధించారు. ఉపాధ్యక్ష పదవులకు 'మన ప్యానెల్' నుంచి మోహన్ వడ్లపల్లి, 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' నుంచి దామోదర్ ప్రసాద్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా 'మన ప్యానెల్' అభ్యర్థులు అమ్మిరాజు, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ గెలుపొందారు.

ఇక కార్యవర్గ సభ్యుల (ఈసీ మెంబర్స్) పదవుల్లోనూ 'మన ప్యానెల్' హవా కొనసాగింది. ఈ ప్యానెల్ నుంచి పద్మిని, ఏషియన్ సునీల్, మోహన్ గౌడ్, శివలెంక కృష్ణప్రసాద్, దానయ్య సహా మొత్తం 12 మంది విజయం సాధించగా, 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' నుంచి మైత్రీ రవి, నిరంజన్ రెడ్డి, డీఎస్ రావు సహా ముగ్గురు గెలుపొందారు. అయితే, ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నిక కోర్టు కేసు కారణంగా ప్రస్తుతానికి నిలిచిపోయింది.

ఈ సందర్భంగా అధ్యక్షుడు సి. కల్యాణ్ మాట్లాడుతూ, తమ ప్యానెల్‌కు దాదాపు 95 శాతం మద్దతు ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా చిన్న నిర్మాతలు ఎదుర్కొంటున్న విడుదల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులపై దృష్టి సారిస్తామన్నారు. వారి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, త్వరలోనే ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన బండ్ల గణేశ్‌కు ధన్యవాదాలు చెబుతూ, ఇకపై అందరం కలిసికట్టుగా పనిచేస్తామని పిలుపునిచ్చారు.

కోశాధికారిగా ఎన్నికైన చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన గెలుపునకు ఎన్టీఆర్ ఆశీస్సులు, నందమూరి కుటుంబం మద్దతు కూడా కారణమని పేర్కొన్నారు. చిన్న నిర్మాతలకు అండగా ఉంటూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని తెలిపారు. మొత్తంగా, నిర్మాతల మండలిలో 'మన ప్యానెల్' విజయంతో చిన్న నిర్మాతల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు

# పెడితే వదిలే ప్రసక్తే లేదు.. వడ్డీతో సహా చెల్లిస్తాం

అధికార కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో పారదర్శకంగా విధులు నిర్వహించిన వ్యవస్థను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం హింసను ప్రోత్సహించేలా వాడుకుంటోందని తీవ్రంగా ధ్వజమెత్తారు.

తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన పువ్వాడ... అధికార పార్టీ నేతల సైగలకు అనుగుణంగా తప్పుడు పనులు చేస్తున్న పోలీసు అధికారుల జాబితా తమ దగ్గర సిద్ధంగా ఉందన్నారు. చట్టాన్ని పక్కనపెట్టి బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఇకనైనా ఏకపక్ష వైఖరిని విడనాడి, నిష్పాక్షికంగా చట్టపరిధిలో పనిచేయాలని సూచించారు.

# మధ్యప్రదేశ్‌లో కల్తీ మద్యం కల్లోలం.. 12 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

తీవ్ర కలకలం రేపడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. ప్రభావిత గ్రామాల్లో వైద్య పరీక్షలు ప్రారంభించి, ముందుజాగ్రత్త చర్యగా పలు మద్యం దుకాణాలను సీల్ చేశారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "సంబంధిత మంత్రి, అధికారులను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించాను. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇలాంటి వాటిని మా ప్రభుత్వం ఎంతమాత్రం సహించదు" అని ఆయన మీడియాకు తెలిపారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు**

ఈ మరణాల నేపథ్యంలో జిల్లాలో అక్రమ, నకిలీ మద్యం అమ్మకాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "బాంబే విస్కీ" పేరుతో ఓ నకిలీ బ్రాండ్‌ను విక్రయిస్తున్నారని, దీనిపై ఓ మద్యం కాంట్రాక్టర్ ఇటీవలే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానిక కథనాలు పేర్కొంటున్నాయి. నాలుగు రోజుల క్రితం లైసెన్స్ పొందిన మద్యం కాంట్రాక్టర్లు సైతం ఎక్సైజ్ అధికారులతో జరిగిన సమావేశంలో నకిలీ మద్యం అమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మిథైల్ ఆల్కహాల్‌గా అనుమానం**

కల్తీ మద్యం సేవించి అస్వస్థతకు గురైన వారిలో తీవ్రమైన లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు తెలిపారు. శరీరం నీలంగా మారడం (సైనోసిస్), కండరాలు బిగుసుకుపోవడం వంటివి గమనించినట్లు చెప్పారు. ఇది మిథైల్ ఆల్కహాల్ పాయిజనింగ్ కావచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ దేవేష్ పటేరియా తెలిపారు.

"ప్రస్తుతం 9–10 మంది మరణించినట్లు మాకు సమాచారం ఉంది. మా వైద్య బృందాలు మూడు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేస్తున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత 24 నుంచి 48 గంటల్లో మద్యం సేవించి వాంతులు, తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి రావాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం నౌరా, ఘుగ్రు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు ఆ ప్రాంతంలోని ఆరు మద్యం దుకాణాలను సీల్ చేసి, అనుమానాస్పద మద్యం నమూనాలను పరీక్షల కోసం సేకరించారు. అసలు ఈ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు, పరిపాలన యంత్రాంగం దర్యాప్తు కొనసాగిస్తున్నాయి. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు అందిన తర్వాతే మరణాలకు కచ్చితమైన కారణాలు తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.

# రాజమండ్రిలో కుండపోత.. రోడ్లన్నీ జలమయం

- మొదటి పేజి తరువాయి

నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సాయంత్రం పనుల మీద బయటకు వెళ్లినవారు, ఇళ్లకు తిరిగి వెళ్లేవారు అకస్మాత్తుగా కురిసిన వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతిసారీ చిన్నపాటి వర్షానికే నగరం ఇలా జలదిగ్బంధంలో చిక్కుకోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం కారణంగానే ఈ దుస్థితి తలెత్తుతోందని వారు ఆరోపిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు.ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

# ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.. ఒకరి మృతి

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఆరుగురిని సహాయక బృందాలు సురక్షితంగా వెలికితీశాయి. శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనం సుమారు 40–50 ఏళ్ల నాటిది. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం ఐదు అంతస్తులున్న ఈ భవనాన్ని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఒక వ్యక్తిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, ఇది రాజకీయ విమర్శలు చేసే సమయం కానప్పటికీ, జవాబుదారీతనం ఎక్కడ అని ప్రశ్నించారు. "ఈ ప్రాంతంలో పీజీలు ఏ పరిస్థితుల్లో నడుస్తున్నాయో అందరికీ తెలుసు. వాటికి లేఅవుట్ ప్లాన్లను ఎవరు మంజూరు చేస్తున్నారు? అగ్నిమాపక భద్రతను ఎవరు ధ్రువీకరిస్తున్నారు? మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల పాత్ర ఏమిటి? ఎవరో ఒకరు బాధ్యత వహించాలి" అని ఆయన నిలదీశారు. విద్యార్థులే శిథిలాల నుంచి ముగ్గురిని బయటకు లాగారని, ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఘటనను అత్యంత విషాదకరమని అభివర్ణించారు. "ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఢిల్లీలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి పౌరుల భద్రతకు చర్యలు తీసుకోవాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత, మాజీ సీఎం అతిషి కూడా ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ఆమె పేర్కొన్నారు.

సమీపంలోనే ప్రచారం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, తాము ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురిని కాపాడామని తెలిపారు. ప్రమాద స్థలంలో విద్యార్థులకు చెందిన పుస్తకాలు కనిపించాయని, ప్రభుత్వ వైఫల్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపించారు.

ప్రమాదం

జరిగిన భవనం పక్కనే ఉన్న పీజీలో నివసించే ఓ విద్యార్థి మాట్లాడుతూ, "భోజనం చేశాక ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు భవనం కంపించింది. బాల్కనీలోకి వచ్చి చూస్తే అంతా దుమ్ముతో నిండిపోయింది. కిందకు దిగాక భవనం కూలిందని అర్థమైంది. అధికారుల కంటే ముందే మేం ఒకరిని శిథిలాల నుంచి బయటకు లాగాం" అని తెలిపారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ, ఇంకా 20–30 మంది శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

# ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలు..

## విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం

ఇండోనేషియాలోని అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం మరోసారి బద్దలైంది. శుక్రవారం రాత్రి నుంచి ఉగ్రరూపం దాల్చిన ఈ అగ్నిపర్వతం నుంచి వెలువడుతున్న బూడిద, ధూళి మేఘాల కారణంగా రాజధాని జకార్తాలో విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందుజాగ్రత్త చర్యగా సోకర్నో-హట్టా అంతర్జాతీయ విమానాశ్రయంలో 300కు పైగా విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. దీంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జావా, సుమత్రా దీవుల మధ్య ఉన్న ఈ అగ్నిపర్వతం నుంచి వెలువడిన బూడిద ఆదివారం ఉదయం జకార్తా విమానాశ్రయ పరిసరాలను కమ్మేసింది. దీంతో అధికారులు తొలుత ఉదయం 9:30 గంటల వరకు, ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటల వరకు విమాన రాకపోకలను నిలిపివేశారు. మొత్తం 301 విమానాలను రద్దు చేయగా, వాటిలో 58 అంతర్జాతీయ సర్వీసులు ఉన్నాయి. ఈ పరిణామంతో 22,000 మందికి పైగా ప్రయాణికులపై ప్రభావం పడింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్, మలేషియా ఎయిర్‌లైన్స్ వంటి సంస్థలు జకార్తాకు తమ సర్వీసులను రద్దు చేసుకున్నాయి. సింగపూర్, దోహా, సిడ్నీ, కౌలాలంపూర్ వంటి ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి.

అగ్నిపర్వతం నుంచి బూడిద మేఘాలు జావా వైపు 20,000 అడుగులు, సుమత్రా వైపు 50,000 అడుగుల ఎత్తు వరకు వ్యాపించాయి. నిరంతర భూ ప్రకంపనలు, లావా వెదజల్లడం, భారీ శబ్దాలతో ఆ ప్రాంతం దద్దరిల్లుతోంది. బూడిద కారణంగా కంటికి సంబంధించిన సమస్యలు తలెత్తడంతో కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. మత్స్యకారులు కూడా సముద్రంలోకి వేటకు వెళ్లలేదు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు మాస్కులు, కళ్లజోళ్లు తప్పనిసరిగా ధరించాలని ఇండోనేషియా విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.ప్రస్తుతానికి సునామీ ముప్పు ఏదీ లేదని అధికారులు స్పష్టం చేసినప్పటికీ, ప్రజల్లో ఆందోళన నెలకొంది. 2018లో ఇదే అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా సంభవించిన సునామీలో 400 మందికి పైగా మరణించారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఉండటంతో ఇండోనేషియాలో తరచూ అగ్నిపర్వతాలు, భూకంపాలు సంభవించడం సాధారణమే.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వంచుల పంచాయతీలో ఎన్నికలకు కూటమి సన్నద్ధత

స్థానిక సంస్థల ఎన్నికలకు సమష్టిగా పనిచేయాలని నిర్ణయం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జీకే వీధి మండలం వంచుల పంచాయతీలో కూటమి నాయకులు సమావేశమయ్యారు. ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు నాయకులు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని ప్రజలకు వివరించడంతో పాటు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, తమ అభిప్రాయాలను ప్రజలకు వివరించాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మఱ్రి సత్యనారాయణ, పూజారి నారాయణమూర్తి, వెంకటరావు, మల్లుపడల్, సీహెచ్. అచ్యుత్, భూపతి, రీమల నారాయణరావు, కృష్ణ, రఘువంశి, సూర్యనారాయణ, రాంబాబు, వీరస్వామి, సోమలింగం, ఆనందరావు, మఱ్రి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్



- ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించాల
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 06 :** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమా లు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు రెవె న్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికా రులు హాజరుకానున్నారని తెలిపారు. ప్రజలు తమ సమ స్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమ ర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. అలాగే ప్రజలు తమ సమస్యలను 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 ద్వారా, మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలపై కార్యక్రమంలో సమీక్ష నిర్వహించను న్నట్లు చెప్పారు. సంబంధిత అధికారులు తమ శాఖల నివేదికలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## అక్రమ మద్యం విక్రయంపై గాజువాక పోలీసుల దాడి --మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 06:** గాజువాక పోలీస్ స్టేషన్ సిఐ వాసు నాయుడు ఆదేశాల మేరకు, ఎస్సై కె. రామకృష్ణ సిబ్బందితో కలిసి కుంచమాంబ కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దారపురెడ్డి రాము వయస్సు 51ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద ఉన్న 180 ఎమ్ ఎల్ 9 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చెసి, తదుపరి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# జీకే వీధిలో వైసీపీకి షాక్.. సంకడా పంచాయతీలో జనసేన జోరు!

- సంకడా పంచాయతీలో 300 మందికి పైగా జనసేనలో చేరిక
- డా. వంపూరు గంగులయ్య సమక్షంలో పార్టీ కండువాలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** వైసీపీకి బలమైన ప్రాంతంగా పేరున్న జీకే వీధి మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. పాడేరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య సమక్షంలో పలువురు గ్రామస్థులు జనసేన పార్టీలో చేరారు. సంకడా పంచాయతీలోని పలు గ్రామాల్లో నిర్వహించిన విస్తృత పర్యటన, చేరికల కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. జీకే వీధి మండలం సంకడా పంచాయతీ అధ్యక్షుడు ఉల్లం ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోవాడ,వసువాడ,కుమ్మరిపల్లి గ్రామాలకు చెందిన 300 మందికి పైగా వైసీపీ కార్యకర్తలు, గ్రామస్థులు జనసేన పార్టీలో చేరారు. ఎర్ణపల్లి, ఉసిరిగూడెం గ్రామాలకు చెందిన పలువురు కూడా పార్టీ కండువాలు కప్పుకున్నారు. అనంతరం గతంలో వైసీపీకి బలమైన గ్రామంగా భావించిన వాసువాడకు చెందిన ప్రజలు సైతం జనసేనలో చేరడంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డా. వంపూరు గంగులయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాల కోసం గిరిజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతోందని తెలిపారు. జనసేన పార్టీలో చేరిన గ్రామస్థులు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం పనిచేస్తున్న నాయకత్వాన్ని చూసి పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని గంగులయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ,అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీరవెంకట్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు, కొయ్యం బాలరాజు, అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత, ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి, పంచాయతీ అధ్యక్షుడు కూడా రామకృష్ణ, మాజీ ఎంపీపీ బాబురావు, వంపూరు రమేష్, వంశీకృష్ణ, కొయ్యం ఇమ్మానుయేల్ సిద్ధు, చల్లంగి శ్రీను, లోత బాబీ, గబులంగి గణేష్, కొర్ర జగన్, పాంగి కృష్ణ, మఠం శ్రీను, గుంట కోటి తదితరులు పాల్గొన్నారు. సంకడా పంచాయతీలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుండే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలి.

- అల్లూరి జిల్లా ఇంచార్జి పుట్టా గంగయ్య పిలుపు.



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 6:**మండల పరిధిలో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పార్టీ కోసం అంకితభావంతో పలిచేయాలని అల్లూరి జిల్లా బీజేపీ ఇంచార్జి పుట్టా గంగయ్య పిలుపు నిచ్చారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంపరి శివ కుమార్ అధ్యక్షతన బీజేపీ మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జి గంగయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి పనిచేయాలని అన్నారు. శక్తి కేంద్ర ఇంచార్జిల నియామకం యూత్ అధ్యక్షులు నియామకాన్ని పాటిస్తంగా నిర్వహించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసే విధంగా ఇప్పటినుండే కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగతల్లి, పార్టీ ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చక్రరావు, మహిళా మోరచ్చ కార్యదర్శి గౌరీ పార్వతి, లక్ష్మణ్ అచ్యుత్వాణి, ఏం.శ్రీను డివిడి ప్రసాద్, మల్లేష్,చిన్నిరాజు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

కూటమి పాలనలో గ్రామాలకు నిధుల కొరత: మాజీ సర్పంచ్ కె. రామకృష్ణ



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6**: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని దామనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ అల్లూరి జిల్లా కోశాధికారి కె. రామకృష్ణ అన్నారు. సంకడా పంచాయతీ ఉసిరిగూడెంలో పెదవలస మాజీ సర్పంచ్ కృష్ణ వంశీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌లు, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, సీసీ రోడ్లు, తాగునీటి పథకాలు, పెన్షన్ కానుక, అమ్మఒడి, రైతు భరోసా వంటి కార్యక్రమాలతో గ్రామాలకు మేలు జరిగిందన్నారు. తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలోనూ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. మిషన్ కనెక్ట్ పాడేరు ద్వారా గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. జనసేనలో చేరినంత మాత్రాన గత వాస్తవాలను మరిచి విమర్శలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని రామకృష్ణ హెచ్చరించారు.

## ధారాలమ్మ రైన్‌గేజ్ వద్ద ఘోర ప్రమాదం.. ఒకరు మృతి

- బైక్ అదుపుతప్పి లోయలోకి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6**: అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ధారాలమ్మ రైన్‌గేజ్ వద్ద బైక్ అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జర్రెల గ్రామానికి చెందిన రాజారావు తన బంధువు సన్యాసమ్మ, కుమారుడు శివతో కలిసి బైక్‌పై ప్రయాణిస్తున్నారు. ధారాలమ్మ రైన్‌గేజ్ వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో బైక్ అదుపుతప్పి లోయలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో శివ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన రాజారావు, సన్యాసమ్మలను స్థానికులు గుర్తించి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా దారకొండ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

# పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండ



**గోపాలపట్నంలో 17 మంది లబ్ధిదారులకు రూ.8.30 లక్షల ఆర్థిక సాయం**

**విశాఖ పశ్చిమం , పెన్ పవర్, సెప్టెంబరు 6 :** తీవ్ర అనారోగ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలు స్తోందని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు అన్నారు. గోపాలపట్నంలోని తన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 17 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8,30,312 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గణబాబు అందజేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన ఈ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ.. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గ పరిధిలో వైద్య సహాయం కోసం తనను ఆశ్రయించే అర్హులైన వారికి సీఎంఆర్ ఎఫ్ ద్వారా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

లబ్ధిదారులకు మంజూరైన సాయం ఆదారి మంగ లక్ష్మి రూ.60,046, పిల్లి విక్రాంత్ రూ.33,230, గానివాడ అప్పలరాజు రూ.64,901, అద్దాల చరణ్ రూ.32,049, డాకరాపు అప్పలనరసమ్మ రూ.45,810, తోట హరిత రూ.38,971, తోట లక్ష్మీనారాయణ రూ.44,132, పెట్ల దుర్గారావు రూ.65,607, తోట సావిత్రి రూ.43,024, పాండూరి సత్యనారాయణ రూ.1,00,000, కొప్పిశెట్టి భవాని రూ.62,983, చేమంతుల దీప్తి రూ.46,550, సిరిపురపు రమణ రూ.20,389, దేవర రామలక్ష్మి రూ.62,860, రాజాన అప్పారావు రూ.43,434, రాపర్తి అప్పారావు రూ.27,312, పెడగాడి లక్ష్మి రూ.39,014 చొప్పున సాయం పొందారు.

కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ గణబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞ తలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లకు సెప్టెంబర్ 7 నుంచి దరఖాస్తులు

**16 వరకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో స్వీకరణ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త పెన్షన్ల మంజూ రుకు అర్హులైన వారి నుంచి సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాల యాల్లో దరఖాస్తుల స్వీకరణతో పాటు ఆన్‌లైన్ నమోదు, ఈ–కేవైసీ ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారు నిర్దేశిత దరఖాస్తు ఫారాన్ని సంబంధిత స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ సూచిం చారు. దరఖాస్తుతో ఆధార్, రైస్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకర ణ పత్రంతో పాటు సంబంధిత కేటగిరీకి చెందిన ధ్రువీకరణ పత్రాలను జత చేయాలని పేర్కొన్నారు.

దరఖాస్తులపై ప్రాథమిక పరిశీలన, ఈ–కేవైసీ, అర్హత నిర్ధారణ, క్షేత్రస్థాయి భౌతిక తనిఖీ అనంతరం సంబంధిత అధికారులు సిఫార్సు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ అనుమతి, బడ్జెట్ లభ్యతకు లోబడి తుది పెన్షన్ మంజూరు ఉంటుందని స్పష్టం చేశారు. పెన్షన్ మంజూరైన నెల నుంచే చెల్లింపులు ప్రారంభమవుతాయని తెలిపారు.

అర్హులైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజల సౌకర్యార్థం దరఖాస్తు నమూనాను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.




## రౌడీషీటర్లకు గాజువాక సీఐ వాసు నాయుడు కౌన్సెలింగ్



**గాజువాక :పెన్ పవర్ సెప్టెంబర్ 06:**గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు గాజువాక సీఐ వాసు నాయుడు ఆధ్వర్యంలో ఈ రోజు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరాలకు దూరంగా ఉండి, శాంతియుతంగా జీవించాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని సీఐ తెలిపారు.

ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు గాజువాక పోలీసులు కట్టుబడి ఉన్నారని సీఐ వాసు నాయుడు పేర్కొన్నారు.

## మూడు దశాబ్దాల సేవా ప్రస్థానానికి ముగింపు

- ఘన సన్మానం ఇద్దరు అధికారులకు
- శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబరు 06 :** సమాచార పౌర సంబంధాల శాఖ ఇంజనీరింగ్ విభాగంలో మూడు దశాబ్దాలకు పైగా అంకితభావంతో సేవలందించిన డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సమాచార శాఖ అధికా రులు, సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం ప్రాంతీయ సమాచార ఇంజనీర్ సి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం నిబద్ధతతో పనిచేసి శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, సేవా తత్పరత అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంత రం వారు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాం క్షించారు. మరో ప్రాంతీయ సమాచార ఇంజనీర్ పి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇరువురు అధికారులు తమ ఉద్యోగ జీవితం లో సహచరులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తిస్తూ శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వారి సేవలను శాఖ ఎప్పటికీ స్మరించుకుంటుందని తెలిపారు.

డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావు ప్రాంతీయ సమాచార ఇంజనీర్, విశాఖపట్నం కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లుగా పనిచేశారు. మూడు దశాబ్దా లకు పైగా సాగిన ఉద్యోగ ప్రస్థానంలో సమాచార శాఖకు సంబంధించిన ఇంజనీరింగ్ కార్యకలాపాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

ఈ కార్యక్రమంలో జోన్–1, జోన్–2 పరిధిలోని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది, పదవీ విరమణ చేసిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి, శ్రీనివాసరావులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని శు భాకాంక్షలు తెలిపారు.

## నడుపూరులో సామాజిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్ 06:** సామాజిక అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 76 వ వార్డు,పెద నడుపూరు గ్రామంలోని నూకాంబిక ఆలయం వద్ద రూ.15 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని వార్డు మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించినప్పుడే సమాజం మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికే 240 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని రానున్న రోజుల్లో మరిన్ని నిధులను నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్,సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,బెల్లాల పెంట బాబు,కృష్ణ,నాగేశ్వరరావు,రౌతు గోవింద్,పంచదార్ల ఉగ్రం,బాశెట్టి అప్పారావు,జెర్రిపోతుల ముత్యాలు, సుదర్శన్, శివ శంకర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు సచివాలయ ఉద్యోగుల కదంతొక్కు

**ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన కూడలిలో సచివాలయ ఉద్యోగుల బైఠాయింపు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 06 :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన ఆదివారం మరింత ఉధృతమైంది. గత మూడు రోజులుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద కొనసాగు తున్న నిరసనలో భాగంగా ఉద్యోగులు నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జోన్--1 పరిధిలోని ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆందో ళనలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఉద్యోగులు ప్రధాన కూడలిలో రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఉద్యోగుల నినాదాలు, బాటిళ్ల శబ్దాలతో నగరం నడిబొడ్డు హోరెత్తింది. "ఉద్యోగం చేస్తాం.. ఊడిగం చేయం" అంటూ నినదిస్తూ తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.

సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకున్నట్లు సమాచారం.

ఈ ఆందోళనలో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న పల్లా



**కూర్మన్న పాలెం: పెన్ పవర్ సెప్టెంబర్06**:జీవీఎంసీ 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంలో భాగంగా దేవదేవుని దర్శనం చేసుకొని, ఏదూరివానిపాలెం గ్రామంలో విండ్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువకులంతా కూడా ఆటలను స్పోర్టీగా తీసుకోవాలని గెలుపు ఓటములనే ఆస్వాదించగలగాలని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసు ఇల్లపు ప్రసాదు, కర్రి అప్పలరాజు , డొక్కా రమేష్ గారు, గజ్జల నూకరాజు, గొల్లవిల్లి కమాండో నూకరాజు, డాక్టర్ తాతాజీ, గాజువాక నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి,ఏదూరి గౌరీ, గొల్లవిల్లి నూకరాజు,ఉరుకూటి అప్పలరాజు, ఈగల రమణ, ఛట్టి నాగరాజు, ఉరుకూటి మరిడయ్య, ఛట్టి అంజి, పచారి రాము, కర్రి బంగారు నాయుడు,వైయస్ నాయుడు, ఏదూరి ధర్మారావు, వెంకట అప్పారావు, కర్రి పైడిరాజు, కర్రి తలుపులు నాయుడు, ఏదూరి కనకారావు,మొల్లి అప్పారావు, దొప్ప చినవెంకటరమణ, దొప్ప ఆనంద్, ఎలమంచిలి రమణ, ఎదూరి నరేంద్ర, ఏదూరి కుమార్, ఏదూరి శ్రీను, ఏదూరి శ్రీను, ఏదూరి రాజు, ఏదూరి ప్రసాదు, నమ్మి నీలదేముడు,వియ్యపు అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ సమస్యలు తెలుసుకుంటూ .

**కొయ్యూరులో టీడీపీ ప్రధాన కార్యదర్శి దొరబాబుతో ప్రచారం .**



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 6 :**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేలా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా అని కొయ్యూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలుపై ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆదివారం కార్యదర్శి దొరబాబు ఆధ్వర్యంలో కొయ్యూరు లో బూత్ నేం 71 నుంచి 76 వరకు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకడుగు వేయకుండా అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ పాడి వెంకటేష్, యూనిట్ ఇంచార్జి కునిశెట్టి చంద్రరావు, అల్లు బాలరాజు, మోట్టడం కృష్ణ, బూత్ కన్వీనర్ వెంకటరమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ



**చింతపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 6**:చింతపల్లి పర్యటనలో భాగంగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ చింతపల్లి ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, జనసేన నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. చింతపల్లి పంచాయతీ జనసేన అధ్యక్షుడు సుర్ల వీరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోను దుశ్శాలువాతో సన్మానించి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గ నాయకుడు గొర్లే వీర వెంకట్, జనసేన పార్టీ యూత్ అధ్యక్షుడు గాజుల శ్రీను, గడ్డం నాని, ముసాడ రాము, సుర్ల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ డిమాండ్.గృహ వినియోగదారులు సహకరించాలి.

- రాత్రి వేళల్లో గ్రిడ్ ఫ్రీక్వెన్సీ పడిపోతుండటంతో తప్పనిసరి కోతలు
- పార్వతీపురం మన్యం ఎలక్ట్రికల్ ఎస్ఈ విజ్ఞప్తి.



**పార్వతీపురం,సెప్టెంబర్ 06 పెన్ పవర్.**జిల్లాలో మారిన వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని,ముఖ్యంగా రాత్రి వేళల్లో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడంతో గృహ వినియోగదారులకు తాత్కాలికంగా విద్యుత్ నిలిపివేత తప్పడం లేదని ఎలక్ట్రికల్ పర్యవేక్షక ఇంజనీరు (ఎస్ఈ) ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ పరిస్థితిని అర్థం చేసుకుని విద్యుత్ సంస్థకు సహకరించాలని ఎలక్ట్రికల్ పర్యవేక్షణ ఇంజనీరు (ఎస్.ఈ) పత్రిక విలేకరులతో అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ?,వర్షాభావం లేదా వాతావరణ మార్పుల కారణంగా పవన,జల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని వివరించారు. డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే జిల్లాలోని పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేసినప్పటికీ,రాత్రి సమయంలో గ్రిడ్ ఫ్రీక్వెన్సీ వేగంగా పడిపోతోందని పేర్కొన్నారు. గ్రిడ్ కుప్పకూలకుండా కాపాడేందుకే అత్యవసర పరిస్థితుల్లో గృహ విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సి వస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేద్దామన్నా తగినంత విద్యుత్ లభ్యత లేదని,అయినప్పటికీ సమస్య త్వరలోనే సమసిపోయేలా విద్యుత్ సంస్థ శ్రమిస్తోందని ఎస్ఈ స్పష్టం చేశారు. విద్యుత్ అడ్డంకుల వల్ల ప్రజలకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తూ,అత్యవసరం కాని విద్యుత్ ఉపకరణాలను రాత్రి పూట వాడకుండా సహకరించాలని ఎలక్ట్రికల్ ఎస్,ఈ విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగుల హక్కులపై జేఏసీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి



**పాక్షిక ప్రయోజనాలను 'గొప్ప విజయం'గా ప్రచారం చేయడం సరికాదు: డీటీఎఫ్**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు ప్రకటించడం స్వాగతించదగిన విషయమేనని, అయితే పరిమిత ప్రయోజనాలు లభించినందుకు 'గొప్ప విజయం సాధించాం' అంటూ సంబరాలు చేసుకోవడంపై వివిధ ఉద్యోగ జేఏసీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు ఎస్. గురుదొర, ప్రధాన కార్యదర్శి ఎం. దేముడు సూచించారు. ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏ బకాయిల్లో రెండు మాత్రమే చెల్లించనున్నట్లు ప్రకటించడం, 2022 నాటి సరెండర్ లీవ్ బకాయిలను వచ్చే సంక్రాంతికి చెల్లిస్తామని చెప్పడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. అలాగే ఐఆర్ ప్రకటించకుండా 12వ పీఆర్సీని రెండున్నరేళ్ల కాలపరిమితితో ఏర్పాటు చేయడం ఉద్యోగులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కలిగిస్తుందా అనే అంశంపై జేఏసీలు ఆలోచించాలని కోరారు. సీపీఎస్--జీపీఎస్ విధానాలపై గతంలో ఇచ్చిన హామీల అమలు, సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు పూర్తిగా సాధించే వరకు జేఏసీలు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించాలని కోరారు. ప్రభుత్వంతో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం అభినందనీయమేనని, జేఏసీల ప్రయత్నాలను విమర్శించడం తమ ఉద్దేశం కాదని డీటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. అయితే సాధించినవి, ఇంకా పరిష్కరించాల్సినవి, వాటి గడువులు, అమలు కాకపోతే తదుపరి కార్యాచరణపై ఉద్యోగులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఉద్యోగుల హక్కులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

# గోకవరంలో వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన డ్రైవర్స్ కాలనీ యువత



**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 06:-**వినాయక ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు యువత సన్నద్ధ మవుతున్నారు.దీనిలో భాగంగా గోకవరం గ్రామంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీలో నమో చిట్టి వినాయక యూత్ ఆధ్వర్యంలో రాబోయే వినాయక ఉత్సవాలకు పందిరి రాట వేసి, పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించిన విధంగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.కుల, మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం విధించిన నిబంధనలకు అనుగుణంగానే గ్రామస్తుల సహకారం తో ఈఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, గ్రామ ప్రజలు అందరూ ఈ ఉత్సవాలలో భాగస్వాములు కావాలని,చిట్టి వినాయక యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు దోసపాటి సుబ్బారావు, వైకాపా జగ్గంపేట అసెంబ్లీ ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నాగూర్ వల్లి బాబా, జనసేన యువజన నాయకులు మహిపాల పాండురాజు, నమో చిట్టి వినాయక యూత్ సభ్యులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



- పెదవలస మాజీ సర్పంచ్ కృష్ణ వంశీ ధ్వజం
- ఉసిరిగూడెంలో జనసేనలో పలువురి చేరిక

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పెదవలస మాజీ సర్పంచ్ కృష్ణ వంశీ విమర్శించారు. సంకడా పంచాయతీ ఉసిరిగూడెం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఆదివారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య నూతనంగా పార్టీలో చేరిన వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కృష్ణ వంశీ మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిధుల కొరత కారణంగా గ్రామంలో కనీస అభివృద్ధి పనులు కూడా చేపట్టలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని గత పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని కొనియాడారు. కూటమి పాలనపై నమ్మకంతోనే ప్రజలు స్వచ్ఛందంగా జనసేన వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి గౌడులు హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

**రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు పొందడమే లక్ష్యం**



**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబరు 6:**రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులు, అవకాశాలను పొందడంలో ఆదివాసి గౌడులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఆదివాసి గౌడుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం ఆదివాసి గౌడులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఆదివారం గంగవరంలో ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఆదివాసి గౌడుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తరతరాలుగా మన్యంలో జీవనం సాగిస్తున్న ఆదివాసి గౌడులకు రాజ్యాంగం కల్పించిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ఐక్యతతోనే తమ హక్కులను సాధించుకోగలమని పేర్కొన్నారు.ఆదివాసి గౌడులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హక్కులపై అవగాహన పెంచుకుని వాటి సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి గౌడులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. హక్కుల సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆదివాసి గౌడ అధ్యక్షుడు మట్ట రామ్మూర్తి గౌడు, పశ్చిమగోదావరి జిల్లా ఆదివాసి గౌడ అధ్యక్షుడు కొప్పుల నాగరాజు గౌడు, పోలవరం ఏజెన్సీ ఏరియా గౌడు సంఘం అధ్యక్షుడు నాయుడు సత్యనారాయణ గౌడు, కొప్పుల దుర్గారావు గౌడు, వేముల వెంకటేశ్వరరావు గౌడు, కార్యదర్శి నండూరి సూర్యభాస్కర్, గూడవల్లి ప్రభాకర్, పలువురు నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం





### 165 మంది రోగులకు వైద్య సేవలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 165 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ అమల్దాసు రాజా రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సేవలు, సూచనలు అందించారు.శిబిరంలో పాల్గొన్న రోగుల్లో 78 మందికి రక్త పరీక్షలు, 13 మందికి థైరాయిడ్ పరీక్షలు, ఒకరికి ఈసీజీ పరీక్ష, 12 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.వైద్య శిబిరానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు అన్నదానం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నార.ఈ కార్యక్రమంలో వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ సిబ్బంది, వాలంటీర్ గిరిరాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి యువకుల అరుదైన ఘనత



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 6 :** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అరుదైన ఘనత సాధించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డు సొంతం చేసుకుని గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. బ్లాక్ బెల్ట్ మూడవ డాన్ కె.లావరాజు 2005లో ఒకే నవ మార్షల్ ఆర్ట్స్ సంస్థ నుండి కరాటే శిక్షణ ప్రారంభించి, 2008లో బ్లాక్ బెల్ట్ మొదటి డాన్, 2017లో రెండవ డాన్, 2026లో ప్రతిష్టాత్మక మూడవ డాన్ సాధించాడు. ప్రస్తుతం ఎంతోమందికి కరాటే శిక్షణ ఇస్తూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆడపిల్లలకు ఆత్మరక్షణ శిక్షణ అందిస్తున్నాడు. వై. శ్రీను 2008లో ఒకే నవ మార్షల్ ఆర్ట్స్ సంస్థలో కరాటే శిక్షణ ప్రారంభించి, 2017లో బ్లాక్ బెల్ట్ మొదటి డాన్ సాధించాడు. ప్రైవేట్ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోని ఆడపిల్లలకు ఉచితంగా ఆత్మరక్షణ తరగతులు నిర్వహిస్తూ సేవ చేస్తున్నాడు. వీరిద్దరినీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ నుండి 8.7 కోట్లు అందజేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 6;** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య సేవలు కు పోలవరం నియోజకవర్గం లో 8 కోట్ల 73 లక్షల రూపాయలు చెక్కులు అందజేసినట్లు బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇచ్చినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు, టీ నర్సాపురం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మండలాల నుండి ఇప్పటివరకు 260 మందికి చెక్కులు అందజేశారు. ప్రజల ఆరోగ్యం కోసం మరింత శ్రద్ధతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పోలవరం నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక.. రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డు సమక్షంలో



**సీతానగరం, పెన్ పవర్, సెప్టెంబర్: 06:**రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలంలోని ముని కూడలి గ్రామానికి చెందిన సుమారు 30 మంది వైసీపీ కార్యకర్తలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జ్ మరియు రుడా చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సమక్షంలో ఆదివారం టిడిపిలోకి చేరారు.యాలమాటి వెంకటేశ్వరరావు, మాడుగుల నాగభూషణం, రాయవరపు రత్న ప్రకాష్, బుంగపెద్ద తాతారావు, తదితరులులకు కండువా కప్పి టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రజాసేవే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి నా సహకారం అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, మాజీ సర్పంచ్ అరవెల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ సానేపల్లి వెంకట రామారావు, యాలమాటి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి, ఓబులు నేని కృష్ణ చైతన్య, కాంద్రు శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## అర్హత కలిగిన వారు వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి.. అడ్డతీగల ఎంపీడీవో కుమార్..

**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 06;** రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ విధి విధానాలు ఖరారు చేయడం జరిగినది అని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 07 నుండి 16 వరకు దరఖాస్తు చేయవచ్చు అని, ఎవరైతే అర్హులు ఉన్నారో వారు సచివాలయం ద్వారా, డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పెన్షన్ అప్లికేషన్ లను నమోదు చేసుకోవచ్చు అని, సదరు అర్జీదారులు పెన్షనునమోదు చేసినట్టుగా రసీదు తీసుకోవలని ఎంపీడీవో తెలిపారు. అడ్డతీగల మండలంలోని అన్ని గ్రామ సచివాలయం లోని సిబ్బంది పెన్షన్ అప్లై చేయడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవో కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

### కాట్రగడ్డ సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం

- కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లాలి: ఎస్ఐ యాసిన్



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దుప్పులవాడ పంచాయతీ కాట్రగడ్డ గ్రామ సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న సీలేరు ఎస్ఐ ఎం.డి. యాసిన్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమారు 70 ఏళ్లు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ప్రమాదవశాత్తూ ఆ ప్రాంతానికి వచ్చి మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని సంబంధిత కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లాలని ఎస్ఐ యాసిన్ కోరారు.

## వేటమామిడి లో బీజేపీ మండల పదాధికారుల సమావేశం...



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 06;** అడ్డతీగల మండలం వేటమామిడి లో బీజేపీ మండల పదాధికారుల సమావేశం ఆదివారం నిర్వహించారు. మండల అధ్యక్షులు కురుసం. రాజబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ .స్వప్న కుమారి హాజరయ్యారు. పార్టీ సంస్థాగత విషయాలు, పార్టీ బలోపేతం మరియు కార్యకర్తల బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.

బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులై సుమారు 20 మంది బీజేపీ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి రాష్ట్ర కార్యదర్శి ఈ .స్వప్న కుమారి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుండ్ల. కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బాదం. మోహన్ , జిల్లా కార్యదర్శి ముత్యాల.విష్ణుమూర్తి,ఓ.బీ.సీ మోర్చా ఉపాధ్యక్షులు ఆవాల. దుర్గారావు , ఓ.బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి.సూర్యచంద్రరావు , మండల పదాధికారులు మరియు బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం -- ప్రజాసేవే పరమావధి.

భారత్ మాతా కీ జై!

వందే మాతరం!

# ఉపాధ్యాయులకు సత్కారం






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06 :**తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవనంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు తెలుగు సాహితీ సమాఖ్య అధ్యక్షులు జంగా శ్రీనివాస రామారాయ్ అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి శశికళ, పెంటపాడు మండల విద్యాశాఖ అధికారి టివి రామకృష్ణ,, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ గట్టిం మాణిక్యాలరావు పాల్గొని ప్రసంగించారు .సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శమని ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి అడుగుజాడల్లో పయనించాలని వక్తలు పేర్కొన్నారు. సభలో సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసుపులేటి రామచంద్రరావు, పూర్వ అధ్యక్షులు మండా బ్రహ్మాజీ , ఫైలు శ్రీనివాసరావు, అపుస్మా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కొట్టే కోటారావ్ తదితరులు మాట్లాడారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు తెలుగు సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.

వాసవి ఇంజనీరింగ్ కళాశాల గణిత అధ్యాపకులు వేమూరి శ్రీనివాసరావు , కడకట్ల డాక్టర్ కోడె వెంకట్రావు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇ.వి. కృష్ణారావు , కొమ్ముగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసం వీర వెంకట సత్యనారాయణమూర్తి, అల్లంపురం స్కూలు ప్రధానోపాధ్యాయురాలు జి. సత్యవతి, మౌంజిపాడు స్కూలు ప్రధానోపాధ్యాయులు డి. నాగేశ్వరరావు, అల్లంపురం స్కూలు ప్రధానోపాధ్యాయురాలు మంగతాయారు, ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ బాజీ

గూడెం మండలం జగన్నాథపురం ఎంపీపీ ఎస్ స్కూలు ఉపాధ్యాయులు ఎన్. రాధా కుమారి , మోదుగగుంట సత్యశ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ పిఆర్ వనిత , విజ్ఞాన వికాస స్కూలు వైస్ ప్రిన్సిపాల్ గురువు లక్ష్మీ సుజాత , భాగ్యలక్ష్మి పేట సన్ షైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గొర్రెల వెంకట శ్రీనివాసులు , రామారావు పేట పూర్ణోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ పచ్చిపాల వెంకటరమణ అనంత లక్ష్మి తదితరులను సత్కరించారు.

# వనిత లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం..

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06:**మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ డి. సుబ్బారావు. ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం శుభ సూచకం అని సేవరంగం లో కూడా పోటీ పడటం బడుగు బలహీన వర్గాలకు సహకారం అందివ్వడం

కుటుంబశీ కు అన్ని తానై సేవలు అందివ్వాడమే కాకుండా సమాజానికి కూడా మేమున్నాం అంటున్నా వనితలకు వందనం అని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ దశక సుబ్బారావు అన్నారు స్థానిక బుద్దాల ఫంక్షన్ హల్ లో డైమండ్ లయన్స్ క్లబ్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రిజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు ఏర్పాటు చేసిన వనిత లయన్స్ క్లబ్ నూతన క్లబ్ ని ప్రారంభించిన ఎం డి. జి యల్ టి శ్రీశాంతి మాట్లాడుతూ డాక్టర్స్ టీచర్స్ న్యాయవాదులు సామాజిక సేవకులు తో ఏర్పాటు చేసిన ఈ క్లబ్ జిల్లా లో మరిన్ని సేవలు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు యల్ సి ఐ ఫ్ చైర్మన్ కాకరాల వేణుబాబు.. క్లబ్ సభ్యులు కు విధి విధానలు తెలియచేసారు ఉప గవర్నర్ లు సూర్యనారాయణ రాజు వెళ్ళంకి సత్య స్వరూప్ పీడీజీ గట్టిం మాణిక్యాల రావు చుక్కా అవినాష్ రాజు లు లయన్ సరస్వతి సుబ్బారావు లు సభ్యులు కు పిన్స్ అందించారు క్లబ్ అధ్యక్షుడు చెన్నారెడ్డి సతీష్ సభకు స్వాగతం పలికారు వనిత లయన్స్ క్లబ్ అధ్యక్షులు కిలపర్తి కావ్య సెక్రెటరీ కాళ్ళ అరుణకుమారి.. పద్మావర్మ.. చింతలపాటి లక్ష్మి.. మల్లిపూడి కనక దుర్గా కొల్లి




రామావతి. శ్రీ పేరి కామేశ్వరి. ఇంద్ర వాణి లలిత. లక్ష్మి దేవి సీతాళం. రామాకుమారినూకల దుర్గ కొత్త సుభద్ర. కొత్త ఉమా మహేశ్వరీ తదితరులు ప్రమాణం చేశారు డీసీయస్ యల్ వెంకటేశ్వరరావు. కుర్మా శ్రీనివాస్ పుట్టా విజయశ్రీ తదితరులు మాట్లాడారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ని సన్మానం చేశారు. సమాన సత్తిబాబు. బత్తుల ప్రసాద్ కోటి విజయ్ కిషోర్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది...

ఆరుగలను చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 06:**ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అలాంటి త్యాగానికి ప్రత్యేకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ లో పాల్గొనడం తన అదృష్టమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి సమాజం అభివృద్ధి చెందిందని అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. చాకలి ఐలమ్మను ముందుగా గుర్తుచేసి స్మరించుకున్న వ్యక్తి జనసేన ని పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పినప్పుడే ఆమె జీవిత చరిత్ర స్టడీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన రజక సంఘానికి రూ 10,000 విరాళం అందించారు. మాజీ ప్రెసిడెంట్ నూకల బుల్లియ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరసిం సోమేష్, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరజక సంఘ గ్రామ అధ్యక్షులు పంగిడి ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు పంగిడి శివ సుబ్రహ్మణ్యం, నాయకులు కోలమూరి శ్రీనివాసు, అత్తిలి పోసుబాబు, పంగిడి పోసయ్య, ఆట్రగడ వెంకటేశు, ఆవిడ ఏడుకొండలు, ఆట్రగడ నరేష్, పంగిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రాతినిధ్యం పెంచుకోవాలి



బిజెపి సీనియర్ నేత మట్టా మంగరాజు

**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 06:-** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పోటీ చేసి అధిష్టానానికి బహుమతి గా మనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మట్ట మంగరాజు పిలుపు నిచ్చారు.

ఆదివారం సాయంత్రం గోకవరం లో బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకన్నబాబు నివాసంలో గోకవరం మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర అధ్యక్షతన గోకవరం మండల బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. మండల ఇన్చార్జి పెండెం సత్యనారాయణ పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు. ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు మట్టా మంగరాజు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక వార్డు సభ్యుడైనా బిజెపి కార్యకర్త ఉండాలని అదేవిధంగా ప్రతి మండల పరిషత్ లో బిజెపి ఎంపీటీసీ సభ్యులు ఉండాలని ప్రతి జిల్లా పరిషత్ లో బిజెపి జడ్పిటిసి సభ్యులు ఉండాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తుందని కనుక పోటీ చేయడానికి ఉత్సాహం ఉన్నటువంటి ఔత్సాహికులు తమ వివరాలను అధిష్టానానికి తెలియజేయాలని కూటమి ధర్మంలో భాగంగా పోటీ చేయవలసి ఉంటుందని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ఔత్సాహికుల వివరాలు తెలియచేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం పెంచుకుంటేనే పార్టీ బలోపేతం అవుతుందని గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేయాలని ప్రజల మన్ననలు పొంది గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే విధముగా పనితీరును మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, బత్తుల వెంకన్న బాబు, జిల్లా కార్యదర్శి కోనా వెంకట సురేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అడపా దొరబాబు, జిల్లా కౌలు రైతుల విభాగం కార్యదర్శి పిల్లా సత్యనారాయణ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు తొట్టామల్లేశ్వరరావు, తామర్ల రాంబాబు, ఎండపల్లి శివప్రసాద్, పిల్లా కళావతి, కే సంగీత, మండిగ వెంకన్న దొర, కర్రీ సూర్య మణికంఠ, ఉంగరాల ఆది విష్ణు, అడపా సతీష్,దాసరి నరసింహారావు,సబ్బిళ్ళ వెంకట రామారెడ్డి,కుప్పాల వీరబాబు,కుసుమంచి నాగేశ్వరరావు, కామిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తులు

సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో స్వీకరణ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 6:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరు కోసం అర్హులైన వారి నుంచి సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పోలవరం జిల్లా డీఆర్డీఏ పీడీ దాసరి రత్నాకర్ రావు తెలిపారు.అర్హులైన దరఖాస్తుదారులు సంబంధిత స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రైస్ కార్డు లేదా ఆదాయ ధ్రువపత్రంతో పాటు సంబంధిత పింఛన్ కేటగిరీకి అవసరమైన ప్రత్యేక ధ్రువపత్రాలను జత చేయాలని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఈ-కేవైసీ పూర్తి చేసి ఉండాలని, ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం సిస్టమ్ ద్వారా జారీ అయ్యే రసీదును తప్పనిసరిగా పొందాలని సూచించారు. దరఖాస్తు చేసినంత మాత్రాన పింఛన్ మంజూరు కాదని, అర్హత పరిశీలన, భౌతిక తనిఖీ, శాఖాపరమైన పరిశీలన అనంతరం రాష్ట్రస్థాయిలో తుది మంజూరు జరుగుతుందని స్పష్టం చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు తదితర అర్హులైన వర్గాలు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని పీడీ దాసరి రత్నాకర్ రావు కోరారు. సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఈ-కేవైసీ ప్రక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అర్హత, భౌతిక తనిఖీ, శాఖాపరమైన పరిశీలన పూర్తిచేసి అర్హులైన దరఖాస్తులను రాష్ట్రస్థాయి తుది మంజూరు కోసం పంపనున్నట్లు పేర్కొన్నారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు శ్యామల వెంకటరెడ్డి



**మన్యం మరువని మరో అల్లూరి. కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి**

**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** చింతూరు ఏజెన్సీ మన్య ప్రాంతంలో గిరిజన ప్రజల కోసం నిరంతరం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 30వ వర్ధంతిని ఆదివారం ఏడుగురాళ్లపల్లిలోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో సీనియర్ సీపీఎం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి ఎస్కే షాజహాన్ మాట్లాడుతూ. గిరిజనులకు అండగా నిలిచి, వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్యామల వెంకటరెడ్డి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. మల్లంపేట వంటి మారుమూల ప్రాంతాలకు బీటీ రోడ్డు, ఆర్టీసీ బస్సు సౌకర్యాలు, సిబ్బందికి భోజన వసతి వంటి సౌకర్యాల కల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. పోడు భూముల పట్టాలు, తునికాకు బోనస్, వెదురు కార్మికుల న్యాయమైన కూలీల కోసం శ్యామల వెంకటరెడ్డి ధైర్యంగా ఉద్యమించారని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజల్లో చైతన్యం కోసం కృషి చేసిన ఆయనను 1996 సెప్టెంబర్ 6న పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. శ్యామల వెంకటరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పోరాట స్ఫూర్తి, తెగింపు, ధైర్యసాహసాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. తొలుత సీనియర్ నాయకులు కోటేశ్వరరావు సీపీఎం పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం శ్యామల వెంకటరెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లం సుబ్బమ్మ, పొడియం లక్ష్మణ్, చింతా రాంబాబు, సవలం కన్నయ్య, పల్లపు పెద్దరాములు, సోడి దుర్గారావు, మడివి రాజేష్, సవలం దేశయ్య, ఆసు గణేష్, కోటేశ్వరరావు, పి. సుబ్బారావు, జయలక్ష్మి, ప్రియాంక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం. బీజేపీ




**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట సుప్రజ పిలుపునిచ్చారు. చింతూరు మండల బీజేపీ అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన మండల పదాధికారులు, మండల కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి, వారిని పార్టీతో అనుసంధానం చేయాలని కార్యకర్తలకు సూచించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రజాదరణ, అర్హత ఉన్న నాయకులు, కార్యకర్తలను ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ సిద్ధంగా ఉండేలా గ్రామస్థాయిలో కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్ల కోసం స్థానిక సచివాలయంలో దరఖాస్తులు చేసుకునేలా పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందేలా కృషి చేయాలని సూచించారు. అక్టోబర్‌లో కొత్త పింఛన్లు మంజూరయ్యే అవకాశం ఉన్నందున అర్హులను గుర్తించి దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే బీజేపీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అని లక్ష్మయ్య రాజు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ--కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కుప్పుసామి షణ్ముఖం, రవ్వ ఆదమ్మ, శీలం సీతమ్మ, రామారావు, మండల కార్యదర్శి తునికి వీరస్వామి, పరిశీక కామరాజు, ఎస్టీ మోర్చా, యువ మోర్చా అధ్యక్షులు, పరిశీక రంజిత్, నాగులకొండ బాబు, పరిశీక సుమన్, చంద్రయ్య, బాలకృష్ణ, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కొమ్ము జి. ఈశ్వరరావు, కోశాధికారి సత్తిబాబు, ఎస్టీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య లోపంపై కమిషనర్ ఆగ్రహం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**దివాన్ చెరువు పంచాయతీ పరిధిలో పారిశుధ్య లోపంపై కమిషనర్ రాహుల్ మీనా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య అధికారులతో కలసి దివాన్ చెరువు పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. త్రాగునీరు, పారిశుధ్య లోపం, డ్రెయిన్లలో పూడిక తీయకపోవడం, సిబ్బంది సరిగా స్పందించకపోవటం వంటి సమస్యలను గ్రామస్తులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పారిశుధ్యం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, సిబ్బందిని కమిషనర్ హెచ్చరించారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరుకు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్యలో తేడాలు ఉండటంతో మేస్త్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త నిర్వహణ అధ్వాన్నంగా ఉందని.. ఇకపై ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలన్నారు. ఇరుకు వీధుల్లోకి ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితిలో వ్యర్థాల సేకరణకు రిక్షాలు ఉపయో గించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో 30 టెంపరరీ డస్ట్ బిన్ లను మంజూరు చేశారు. దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య అధికారులు, సిబ్బంది నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఎనభై ఏళ్ల వయస్సులోనూ విద్యాసేవలే ధ్యేయం

పదవీ విరమణ చేసి రెండు దశాబ్దాలు దాటినా విద్యాబోధనలోనే పట్నాయక్ మాష్టారు



**గంగవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 6:** ఎనభై ఏళ్ల వయస్సులోనూ ఉపాధ్యాయ వృత్తిపై మమకారంతో, పిల్లలకు విద్యను అందించాలనే తపనతో పదవీ విరమణ చేసి రెండు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలలో విద్యాసేవలు అందిస్తున్న ఎన్.ఎం. పట్నాయక్ మాష్టారు ఆదర్శనీయులని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్నాయక్ మాష్టారి పూర్వ విద్యార్థులు ఆదివారం రాత్రి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, మండల అధ్యక్షులు కారం బొజ్జిదొర, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎస్.వై. భాషా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వందలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత పట్నాయక్ మాష్టారికే దక్కుతుందని కొనియాడారు.

ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యారంగానికి సేవలు అందిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయడం ఆయన విద్యాసేవా తపనకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వైఆర్‌కే ప్రసాద్, శేషు, ప్రభాకర్, ఉదయ్, రాజారెడ్డి, గంగవరం యువసేన నాయకుడు మడకం వెంకటరమణ, ఉపాధ్యాయులు పందుదొర తదితరులు పట్నాయక్ మాష్టారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు.

## కొండప్రాంతంలో మళ్లీ పాముకాటు...



- సమయానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన శ్రీనివాసమూర్తి
- వైద్యం సమయానికి అందడంతో తమ్మిరెడ్డి కి ప్రాణాపాయం తప్పింది

**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్6.** కొండప్రాంతంలో మళ్లీ పాముకాటు ఘటన చోటుచేసుకుంది. కూటూరు పీహెచ్సీ పరిధి గబ్బిలాలగొంది గ్రామంలో ఈ నెల 4న ఉదయం 8 గంటలకు కెచ్చెల తమ్మిరెడ్డి ఇంటి ఆవరణలో గడ్డి తొలగిస్తుండగా కట్లపాము కరిచింది. విషయం తెలుసుకున్న వైద్యాధికారి డా శ్రీనివాసమూర్తి,ఆశా కార్యకర్త సహాయంతో కొండలు దాటి 1 గంటలోనే బాధితుడిని పీహెచ్సీ కి తరలించారు. 3 రోజుల పాటు చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గతంలో కొత్త కార్మనకొండలో విద్యార్థిని సమ్మక్క ప్రియ పాముకాటుతో 12 గంటలు ఆలస్యమై మృతి చెందిందని గుర్తుచేశారు. కొండ ప్రాంతాల్లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, గ్రామస్థులు వెంటనే వైద్య కేంద్రానికి తరలిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆయన కోరారు.

## ప్రశ్నించే వాళ్ళ గొంతు నొక్కుతున్న కూటమి ప్రభుత్వం




వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కంపూడి రాజా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రాష్ట్రంలో డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ నిర్వహిస్తే జైలు జీవితం తప్పదని చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. స్తానిక ప్రకాష్ నగర్ లోని ఆయన కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో రాజా మాట్లాడారు.

తమ హయాంలో జరిగిన అన్ని పరీక్షలపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు సిద్ధమని చంద్రబాబుకు వైయస్ జగన్మోహన్ సవాల్ పై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

డీఎస్సీలో అవకతవకలపై రుజువులు బయటకు వచ్చినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం బాధాకర మన్నారు. ఇసుక మట్టి మద్యం దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. సీఎం తనయుడు అన్న కారణం చేత విద్య శాఖ మంత్రి పదవి తీసు కుని విద్యార్థుల పాలిట శాపంగా మారారన్నారు. పోలీసు వ్యవ స్థను ఇష్టానుసారంగా వాడుకుంటూ ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, సోషల్ మీడియాలో అకౌంట్లను బ్లాక్ చేయడం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి రెండు న్నర సంవత్సరాలు గడుస్తుందని, తాము యాంటీ సోషల్ ఎలిమెంట్స్ కు పాల్పడి ఉంటే ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గంజాయి బ్లేడ్ బ్యాచ్ల అంటూ తప్పుడు కూతలు కూస్తున్న అసమర్థులు ఆరోపణలకే పరిమితం అన్నారు. జక్కంపూడి కుటుంబం పైన తప్పుడు ఆరోపణలు చేసే వ్యక్తులకు సమాధానం చెబుతామని గుర్తుంచుకోవాలన్నారు.

టిడిపి ప్రభుత్వం చేసే అరాచకాలను, తప్పులను వేలెత్తి చూపితే కేసులు కడుతున్నారని స్పష్టం చేశారు. బర్ల బాబురావు అనే వ్యక్తి పనికిమాలిన వ్యక్తిన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న భయపడేది లేదని రాజా స్పష్టం చేశారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి 120 మంది చేరికలు

- శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** నగరంలోని ఒకటో వార్డు లాలాచెరువు సెంటర్ వద్ద నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో 120 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ కార్యాలయం నుండి కుడుపూడి సత్తిబాబు టిడిపి నాయకులతో కలిసి పాదయాత్రగా కార్యకర్తలు, యువత లాలాచెరువు సెంటర్ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి వేదికపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు టీడీపీలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ, సిద్ధాంతం, ప్రజల పట్ల నిబద్ధత ఉన్నాయన్నారు. పార్టీలో సముచితంగా గౌరవిస్తూ, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్

కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై నమ్మకంతో, కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై కార్యకర్తలు పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సంక్షేమ అభివృద్ధి ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాలరాయుడు, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకిరామయ్య

## అడ్డతీగల మండలంలో సంచరిస్తున్న పెద్దపులి...



**అడ్డతీగల ,పెన్ పవర్, సెప్టెంబర్ 06;** ఆదివారం అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయంలో తిమ్మాపురం శివాలయం సమీపంలో మనుషులు సంచరిస్తుండగానే వారికి కొద్ది దూరం నుండి పులి వెళ్లినట్లు పులిని చూసిన గ్రామస్తులు పరుగులు తీశారని సమాచారం. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. శివాలయం సమీపంలో పులి పాదముద్రలను చూసిన గ్రామస్తులు మేతకు వెళ్లిన పశువులపై పులి ఎక్కడ దాడి చేస్తుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పులి తిమ్మాపురం గ్రామ సమీపంలో సంచరించిందన్న వార్త తో అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. విషయం తెలుసుకున్న అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ సంఘటనా స్థలనీ సందర్శించి, ఒంటరిగా ఎవరు రాత్రి సమయంలో బయటకు రావద్దని, గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ గ్రామస్తులకు సూచించారు.

## వాసవి క్లబ్ వారోత్సవాల్లో జర్నలిస్టులకు ఘన సన్మానం.

వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయం.





**పెన్ పవర్ సెప్టెంబర్ 06 :** పెనుమంట్ర: వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా కలవకుంట్ల చంద్ర సేనగుప్త జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని మార్టేరు పంచగ్రామ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వనంపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, బహుమతులతో సత్కరించారు. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని వాసవి క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజ సేవతో పాటు జర్నలిస్టులను గౌరవించడం కూడా తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో, నూలి వారి జోన్ సోషల్ పరిధిలో వారోత్సవాల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నడిపల్లి రాజేష్, జోన్ చైర్మన్ శ్రీమతి నూలి అన్నపూర్ణ, సభ్యులు కొత్త సత్యనారాయణ మూర్తి, శిరం విశ్వనాథ్, నాగేంద్ర ప్రసాద్, విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ మార్టేరు ప్రెసిడెంట్ గాదె సీత, సెక్రటరీ గాదె శ్రీనివాస గుప్తా, ట్రెజరర్ గాదె స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించు పర్యావరణాన్ని రక్షించును

- కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్



**అంబాజీపేట, పెన్ వర్, సెప్టెంబరు 6:**పర్యావరణం, ప్రకృతి మనకు దేవుళ్లే, వినాయకచవితి పండగ సందర్భంగా ప్రకృతికి, పర్యావరణానికి రసాయనాలతో హాని చేకూర్చే , ప్లాస్టాపారిస్ విగ్రహాలను పూజించి, నిమజ్జనం చేయడం వలన, కాలువలు, నదులు కలుషితమై,నీటిలో మట్టి గట్టిపడుతుంది..జలచరాలు మరణిస్తున్నాయి. ఒక పక్క ప్లాస్టిక్ కలుషితం వలన అనేక జీవ జాతులు మనుగడ లేకుండా పోతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి గణపతిని పూజించి ,నిమజ్జనం చేయడం మన సంస్కృతిలో భాగం, నూరు శాతం కాలుష్యం లేకుండా ,మట్టి నీళ్లలో కలిసిపోతుందని సతీష్ అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి గణపతిని పూజించండని ఆయనకోరారు. స్థానికంగా గ్రామ స్థాయి నుండి సచివాలయాలు ,అవగాహన కల్పిస్తే మంచి ఫలితం ఉంటుంది

## పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి-- సంప్రదాయాలను కాపాడుకుందాం

- మట్టి గణనాథుల తయారీలో చిన్నారులకు ఉచిత శిక్షణ



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 6:** పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ర్యాలిలో చిన్నారులకు మట్టి గణనాథుల తయారీలో ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యామ్ జాదూగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో మ్యాజిక్ హౌస్‌లోని అన్నపూర్ణ బాలవికాస్ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారుడు మూర్తి చిన్నారులకు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించి శిక్షణ అందించారు. చిన్నారులు ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా మట్టి గణనాథులను తయారు చేసుకున్నారు. శిక్షణ అందించిన కళాకారుడు మూర్తిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులు తాము తయారు చేసుకున్న మట్టి గణనాథులను చేతబూని గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. “పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథుని పూజిద్దాం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ జాదూగర్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా గణేష్ చతుర్థిని భక్తిశ్రద్ధలతో నిర్వహించవచ్చన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల విలువలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ హితమైన ఆచారాలను ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు.

## కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 6:** కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని సుమారు 123 మంది మిల్లర్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అసోసియేషన్ అధ్యక్షుడిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పేకేటి నాగేశ్వరరావు, కొయ్య శ్రీనుబాబు,సంయుక్త కార్యదర్శిగా కొత్త బైరవకృష్ణ, కోశాధికారిగా పెద్దిరెడ్డి రామాంజనేయ (బాబి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు సరఫరా చేసే బియ్యం విషయంలో కాకినాడ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. కాకినాడ పోర్టులో ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒకరిద్దరు చేసే తప్పుల కారణంగా మొత్తం మిల్లర్లపై తప్పుడు సంకేతం వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.కాకినాడ పోర్టు నుంచి బొండం బియ్యం, పచ్చి నూకలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయని రామకృష్ణ తెలిపారు. మిల్లర్ల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణను పలువురు మిల్లర్లు అభినందించి శాలువాలతో సత్కరించారు. అవసరమైతే దీనిని ఇంకా సంక్షిప్తంగా 2--3 పేరాల చిన్న వార్తగా లేదా పెన్ పవర్ పత్రిక శైలిలో కూడా మార్చవచ్చు

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్






- ప్రతి సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:** ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్‌ను యథావిధిగా నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. రంపచోడవరంలోని స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, సర్వీస్‌కు సంబంధించిన అంశాలు, ఇతర ఉద్యోగ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించేందుకు ఇకపై ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలవరం జిల్లా పరిధిలోని ఉద్యోగుల కోసం ప్రతి సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన ఆధార పత్రాలతో హాజరై అర్జీలు సమర్పించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పూర్తి వివరాలతో అర్జీలు సమర్పించాలి

ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అవసరమైన, అర్హత కలిగిన పత్రాలను జతచేసి అర్జీలు సమర్పించాలని కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. పీజీఆర్ఎస్‌కు నేరుగా హాజరు కాలేని వారు 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే సమర్పించిన అర్జీల పరిష్కార స్థితి, పురోగతిని కూడా 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ద్వారా కూడా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న ఈ సేవలను వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కలెక్టర్ కోరారు.

క్యూఆర్ కోడ్‌తో ఫీడ్‌బ్యాక్‌కు అవకాశం

పీజీఆర్ఎస్ సేవలను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేందుకు జిల్లా, మండల స్థాయి కేంద్రాల్లో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేవలు పొందిన అనంతరం ప్రజలు తమ మొబైల్ ఫోన్‌తో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సేవలపై తమ అనుభవాలు, అభిప్రాయాలను నమోదు చేయాలని ఆయన సూచించారు.

# గోదావరి జోన్ లో బిజెపి బలోపేతానికి జండాల పండగ

మీడియా సమావేశంలో ఎంపీ పురంధేశ్వరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సమన్వయంతో సీట్ల కేటాయింపు జరుగు తుందని ఎంపీ పురంధేశ్వరి అన్నారు.తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీల చర్చల్లో పాల్గొన్నారన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏపీలో బిజెపి బలపడాలనేది త పార్టీ ఏజెండా అన్నారు. గోదావరి జోన్ లో ఉన్న ఆరు జిల్లాల్లో పది గంటల్లో 100 జండాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టామన్నారు.

కూటమిలో సీట్ల కేటాయింపులో ఫార్ములా

లేదని సమన్వయం ఉందన్నారు. పేపర్ మిల్లు కాలుష్యం పై ప్రభుత్వం జరిమానా విధించడం శాఖ పరమైన చర్యలు తీసుకోవడం సమంజసమేనన్నారు. రూ. 21 కోట్ల రూపాయల పన్ను కట్టకపోవడం బాధ్యత రాహిత్యమేనన్నారు. ఏ రాష్ట్రానికి అయినా పరిశ్రమలు అవసరమేనని అయితే ప్రజల ప్రాణాలతో, పర్యావరనానికి హాని కలిగిస్తామంటే సహించేది లేదన్నారు. నీ సమావేశంలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బొమ్మల దత్తు, కృష్ణ వీరాంజనేయులు, శ్రీను రంగుల గోపి తదితరులు పాల్గొన్నారు

# నగరంలో 11, 12, 13 తేదీల్లో పికిల్ బాల్ లీగ్



ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 6:**నగరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నమన్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆదిరెడ్డి పికిల్ బాల్ లీగ్--2026 సీజన్--1కు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. జె ఎన్ రోడ్డులోని క్వాడ్ జోన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. క్వాడ్‌జోన్ వేదికగా నిర్వహించనున్న ఈ లీగ్‌లో భాగంగా ఈ నెల 11, 12, 13 తేదీల్లో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పికిల్ బాల్ ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో వేగంగా ఆదరణ పొందుతోందని, రాజమహేంద్రవరం కూడా పోటీపడేలా లీగ్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏజ్ లిమిట్ లేకుండా క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లీగ్‌లో విజేతలకు రూ.30 వేల ప్రథమ , రూ.20 వేల ద్వితీయ, రూ.15 వేల తృతీయ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ బహుమతులను భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన స్పాన్సర్‌గా హోమ్ కంఫర్ట్స్ వ్యవహరిస్తోందన్నారు. . నగరంలోని జీఎస్టీ కార్యాలయం వెనుక ఉన్న టెన్నిస్ కోర్టులను ఆధునీకరించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేసామని తెలిపారు. అదనంగా పికిల్ బాల్ కోర్టులను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నారాయణపురంలోని క్రీడా సదుపాయాలు, గోదావరి పుష్కరాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివిధ క్రీడలకు అవసరమైన వసతులు, జిమ్ తదితర సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం శరవేగంగా కొనసాగు తోందని చెప్పారు. ఎంపీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ ఖేలో ఇండియా నిధుల ద్వారా మోరంపూడి వద్ద రూ.14 కోట్లతో ఎరీనా--2 నిర్మాణం జరుగుతోందని తెలిపారు. రూ.28 కోట్ల ఎరీనా--1 టెండర్ దశలో ఉందని, ఎరీనా--3కు కూడా నిధుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మొత్తంగా సుమారు రూ.54 కోట్లతో మూడు ఎరీనాలతో కూడిన మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పడితే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా విజిలెన్స్ ఎస్పీ నెట్టం రామ్‌కుమార్, టెన్నిస్ క్రీడాకారుడు ఇంద్రరాజు వంటి క్రీడా ప్రతిభావం తులను లీగ్‌కు అనుసంధానం చేయడం క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో షణ్ముక్, యశ్వంత్, రాఘవ తదితరులు పాల్గొన్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com